నల్‌జల్ మిత్ర ఉచిత శిక్షణ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రంలో శుక్రవారం ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు నల్ జల్ మిత్ర ఉచిత శిక్షణా కార్యక్రమం మండల మహిళా సమాఖ్య భవనంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రతి పంచాయతీ నుండి కూడా ఇద్దరు మహిళా సంఘం సభ్యులను గుర్తించి వారికీ మల్టీస్కిల్ ట్రైనింగ్ (ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్, తాపీపని, పంప్ ఆపరేటర్) 60 రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి తరువాత వీళ్ళు గ్రామాలలో ఇంటింటికి కుళాయి పథకం కార్యక్రమం లో భాగంగా టెక్నికల్ సపోర్ట్ ఇవ్వ నున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు జగన్నాధం నాయుడు, సురేష్, ప్రభాకర్, డిజియం ఆనందరావు, శ్రీను ఎం.డీఓ రమణమూర్తి, వెలుగు ఏపీం వీవీ రత్నం, సీసీ, సీఎఫ్‌లు ఎమ్మెల్యేను సన్మానించారు.

టీడీపీ హయాంలోనే ఆఫ్‌షోర్ పూర్తి

వచ్చే ఏడాది నాటికి కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు

పలాస ఎమ్మెల్యే శిరీషా

విశాలాంధ్ర - పలాస : మండలం రేగులపాడు వద్ద నిర్మాణం చేపడుతున్న ఆఫ్‌షోర్ రిజర్వాయరును తమ హయాంలో పూర్తి చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. శుక్రవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మాణం కోసం ఒక్క పైసా నిధులు విడుదల చేయలేదన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మాణం పూర్తి చేసి 25 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. 2025 నాటికి కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. జన్‌మన్ పథకం కింద 3.50 కోట్ల రూపాయల నిధులతో గిరిజన పాఠశాల మంజూరైందన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్యపై డిప్యూటీ సి.ఎం పవన్‌కళ్యాణ్, మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దీనిపై పవన్ కళ్యాణ్ ఉద్దానం మంచినీటి పథకానికి నిధులు వెచ్చించి తద్వారా మున్సిపాల్టీలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా 50 రోజుల పాలనలో ఇచ్చిన మాటకు కట్టుబడి 16,400 ఉపాధ్యాయ పోస్టులకు భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారన్నారు. అలాగే ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులు 1650 కోట్ల రూపాయలు మంజూరు చేయకుండా జాప్యం వహిస్తే అధికారం చేపట్టిన వెంటనే వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఆగస్టు నెలాఖరునాటికి మిగిలిన 650 కోట్లరూపాయలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహనాయుడుకు కేటాయించే నిధులను 50 శాతం వరకు పలాస నియోజకవర్గానికే వినియోగించే విధంగా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వం ఎం.పి నిధులతో అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తే మాజీ మంత్రి అప్పలరాజు అడ్డుకున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలోనే జీడి పిక్కలకు మద్దతు ధర లభించిందని, 8 వేల నుంచి 14 వేల వరకు ధర పెరిగిందన్నారు. పలాసలో స్కిల్‌డవలప్‌మెంటు సెంటరు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు వజ్జ బాబురావు, పి.విఠలరావు, లొడగల కామేష్, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్టారావు, కుత్తుమ లక్ష్మణకుమార్, కిక్కర ఢిల్లీ, కొరికాన శంకర్‌లు పాల్గొన్నారు.

మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు కాసా

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలంలో అక్కుపల్లి మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు కాసా చలపతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మత్స్యకార డెవలప్‌మెంట్ అధికారి బి.సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. అలాగే ఉపాధ్యక్షులుగా సూరాడ లోకనాథం, కార్యదర్శిగా మద్దు జే.జే.రావులు ఎన్నికయ్యారు. నిబంధనలు ప్రకారం మండల తెలుగుదేశం అధ్యక్షుడు సూరాడ మోహనరావు సమక్షంలో తొమ్మిది మంది డైరెక్టర్లు కలిసి అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సూరాడ మోహనరావు మాట్లాడుతూ మత్స్యకారులంతా పార్టీలకు అతీతంగా కలిసి ప్రభుత్వం నుంచి వచ్చిన రాయితీలు అందరికి వచ్చే విధంగా ప్రయత్నించందామని అన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సహాయకులు రాంబాబు, ఉషా, జోత్స్నతో పాటు టీడీపీ నాయకులు సింగిపల్లి బాలక్రిష్ణ, మోస వరప్రసాద్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానికి మందస ఎస్.ఐ నవీన్‌కుమార్, సిఐ ఈశ్వరరావు, పోలీసు సిబ్బంది, విఆర్‌వో ఇందిర, విఆర్‌ఎ కవిత అధికారులు పాల్గొన్నారు.

రేపు 'ఉత్తరాంధ్ర ఆకాంక్షలు-కార్యాచరణ' సన్నాహక సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : "ఉత్తరాంధ్ర ఆకాంక్షలు-కార్యాచరణ"పై సన్నాహక సమావేశం ఆగష్టు 4వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు శ్రీకాకుళంలోని ఇలిసపురం అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్నట్లు కార్యక్రమ సమన్వయకర్తలు పేడాడ కృష్ణారావు, మిస్కా కృష్ణయ్య, చౌదరి లక్ష్మణరావులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అన్ని వనరులు ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఉత్తరాంధ్ర ప్రాంతం రాజకీయ నిర్లక్ష్యంతో బాలారిష్టలతో కునారిల్లుతొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత సమస్యలను, పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణిని ప్రజా బాహుళ్యంలోనికి తీసుకొని వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ సంఘాల ప్రతినిధులు, మేధావులు హాజరువుతారని తెలిపారు. ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రాగా చేయాలనే లక్ష్యం ఉన్నవారంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

మాతృ, శిశు మరణాలు నివారించాలి

వైద్యులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : మాతృ శిశు మరణాలు నివారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వైద్యాధికారులను ఆదేశించారు. మాతృ, శిశు మరణాలు పై శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కేసును డాక్టరే పర్యవేక్షించాలని ఆదేశించారు. హైరిస్క్ కేసులపై అతి జాగ్రత్తగా వైద్యాధికారులే చూడాలని ఎఎన్ఎం, సూపర్ వైజర్లపై పెట్టకూడదన్నారు. వైద్యాధికారులే ఫాలప్ చేయాలని ఆదేశించారు. విజయవంతంగా ప్రసవం అయ్యే వరకు వైద్యులచే చూడాలని పేర్కొన్నారు. డాక్టర్లు 24 గంటలు సర్వీసు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా ఆయన సమీక్షించారు. హై రిస్క్ కైసులు వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే సంబంధిత వైద్యాధికారి పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. మరణాలకు గల కారణాలను ఆయన సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మాతృ, శిశు మరణాలు పునరావృత్తం కాకుండా చూడాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శాంతిశ్రీ అంగన్వాడీ కేంద్రాలు నుండి గర్భిణులకు సరఫరా చేస్తున్న ఐరన్ ఫుడ్(సంజీవని కిట్స్)పై వివరించారు. రిస్క్ కేసులపై పిహెచ్సీలలో వైద్యాధి కారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. గర్భిణులను ఎఎన్ఎంలు జాగ్రత్తగా చూడాలన్నారు. జిల్లాలో మాతృ మరణాలు - 7, శిశు మరణాలు - 11 నమోదైనట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి చెప్పారు. జిల్లాలో 7 మాతృ మరణాలు ఉండగా అందులో మందస, సోంపేట మండలం బట్టిగల్లూరు, నరసన్నపేట మండలం మాకివలస, ఎచ్చెర్ల మండలం, రణస్థలం మండలం రావాడ, జలుమూరు మండలం అచ్యుతాపుర, ఎల్ఎన్ పేటలో ఒకటీ ఒక్కొక్కటి మాతృ మరణాలు జరిగినట్లు వివరించారు. 11 శిశు మరణాలలో మెళియాపుట్టి మండలం కరజాడ, జలుమూరు మండలం అచ్యుతాపురం, జి.సిగడాం మండలం బాతువా, శ్రీకాకుళం టౌన్ అరసవల్లి, ఎచ్చెర్ల మండలం పొన్నాడ, నరసన్నపేట మండలం మాకివలస, ఆమదాలవలస అర్బన్‌లో, సంతబొమ్మాళి మండలం బోరుబద్ర, టెక్కలి మండలం కె.కొత్తూరు, పొందూరు మండలం కింతలి పిహెచ్‌లలో ఒక్కొక్కటి చొప్పున శిశు మరణాలు జరిగాయన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమశాఖ పిడి బి.శాంతి శ్రీ, జిజిహెచ్ నుండి గైనకాలజిస్టు కె.పార్వతి, ఇన్ చార్జ్ డిఐఒ పి.వెంకటరావు, ఆయా మండలాల వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం గుంటూరు వారు 2024-25 సంవత్సరంనకు సంభందించి ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలు కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 31వ తేదీ నుంచి ప్రవేశాలు ప్రారంభం అయ్యాయని చెప్పారు. ఆగస్టు 27వ తేదీ ఆన్ లైన్ లో సబ్మిట్ చేయడానికి ఆఖరు రోజు అన్నారు. ఆగస్టు 28 అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేదీగా తెలిపారు. సెప్టెంబర్ 04వ తేదీ వరకు రూ 200 అపరాధ రుసుముతో అప్లికేషన్ ను ఆన్ లైన్ లో చేసుకోవచ్చని చెప్పారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు పైన తెలిపిన తేదిలలో ఫీజు చెల్లిస్తూ ఓపెన్ స్కూల్ దరఖాస్తును ఆన్ లైన్ లో చేయించుకున్న తర్వాత వచ్చిన రేఫెరెన్స్ నెంబర్ ఆధారంగా ప్రవేశ ఫీజులను అభ్యర్థులు స్వయంగా వెళ్లి ఎ.పి. ఆన్ లైన్ కేంద్రాలలో చెల్లించాలన్నారు. అభ్యర్థులు సమీపంలోని స్టడీ సెంటర్ల వద్దకు వెళ్లి కోఆర్డినేటర్లను సంప్రదించి లాగిన్ ఐడీ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్ చేయించుకోవాలని సూచించారు.

చీడిపూడి పాఠశాల విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసిన విశాఖ వ్యక్తి

విశాలాంధ్ర - జలుమూరు : ధర్మము దానము అరుదుగా కనిపిస్తున్న ఈ రోజుల్లో తమ గ్రామాలకు చెందిన పాఠశాల విద్యార్థులకు ఒక్కరోజైనా చక్కనైన భోజనం ఏర్పాటు చేయాలని కోరికతో సారవకోట మండలం చీడిపూడి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం విశాఖపట్నం చెందిన చీడిపూడి వ్యక్తి చక్కనైన భోజన ఏర్పాట్లు చేపట్టారు. విద్యార్థిని విద్యా ర్థులు చక్కగా ఆనందంగా సహపంక్తి భోజనాన్ని స్వీకరించారు. ప్రధానోపాధ్యాయులు పాజోటి శ్రీనివాస్ బాబు పర్యవేక్షణలో జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి మంచి సహాయ సహకారాలు అందించే వ్యక్తులకు మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ అభినందించారు.

పారిశుద్ధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి : కమిషనర్ నాగేంద్రకుమార్

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగు పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పలాస రెడ్డిక వీధి, ముత్యాలమ్మ కోనేరు, కాశీబుగ్గ జిఎన్ బంగారం దుకాణం సమీపం, రామకృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య పనులు పై కార్మికులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీకి రూ. 42.94 లక్షలు మంజూరు చేసిందని, నిధులతో కేవలం మురికి కాలువలు శుభం చేసేందుకు వినియో గించడం జరుగు తుందన్నారు. కెటి రోడ్డు పై చెత్తాచెదారం లేకుండా చూసుకో వాలన్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంను ప్రతీ వార్డులో తొలగించడం జరుగు తుందన్నారు. ఆయనతో పాటు శానిటేషన్ ఇన్స్పెక్టరలు శివలక్ష్మి, బివి రమణ, శానిటేషన్ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో మెట్ట వైకుంఠ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తర్లకోట గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం ప్రతీ గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపడుతున్నామని చెప్పారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చేపట్టడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టని అధికారుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుధ్య పనులు చేపట్టే సమయంలో పంచాయతీ కార్యదర్శులతో పాటు సచివాలయం ఉద్యోగులు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశా, సచివాలయం ఉద్యోగులు, ఎఎన్ఎం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు కొరత లేకుండా చర్యలు : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : రైతులకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉందని, ఎరువులు కొరత లేకుండా ప్రతీ రైతుకు ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు గౌతు శిరీష ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు తక్కువగా వచ్చాయని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకు వెళ్ళి మరో మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో ఎరువులను తెప్పించి ప్రతీ రైతుకు అందిస్తామని చెప్పారు. ప్రతిపక్షల మాటలను నమ్మొద్దన్నారు. ఖరీఫ్ సీజన్లో ప్రారంభం కాక ముందే వంశధార నీటిని శివారు ప్రాంతాలకు అందించామని, అదే విధంగా సకాలంలో డిఎపి, యూరియా ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఈఓ శ్రీనివాసరావు, పలాస వ్యవసాయ శాఖ ఎడిఎ ఎల్ విమధు, ఎఓ పోలారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్, బి.నాగరాజు, ఆళ్ళ కృష్ణారావు, ఆర్.సుధాకర్, బెండి రమేష్, టి.గంగారాం, వ్యవసాయ శాఖ ఎఈఓ సిహెచ్ శారద, స్వాతి పాల్గొన్నారు.

సోలార్ వినియోగంపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - రణస్థలం : సోలార్ రూట్ ఆఫ్ విద్యుత్ శాఖ భాగంగా ప్రభుత్వం వల్ల సబ్సిడీని ప్రజలకు తెలియజేసే పనిలో బయటికి విద్యుత్ శాఖ సిబ్బంది అవగాహన కనిపిస్తున్న శుక్రవారం 2-08-2024 ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆ సెక్షన్ పరిధిలోగల 1000కు మించి ఉన్న ప్రతి ఇంటికి కనెక్షన్ సంప్రదించి సోలార్ పెట్టుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని సూచించారు. దీనికి ప్రజలు హర్షం తెలియజేసినట్లు ఏఈ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌కు స్వాగతం

విశాలాంధ్ర - హిరమండలం : తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన బాణం వెంకట రమణకు డిప్యూటీ తహసీల్దార్ బి.వెంకట్ రమణతో పాటు, విఆర్ఓ, జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లు కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన బి.సుధాకర్ అయన సొంత జిల్లా కు బదిలీ పై వెళ్లారు. తహసీల్దార్ గా బాధ్యత లు స్వీకరించిన బాణం వెంకట్ రమణ గతంలో కొత్తూరు డిటిగా, పార్వతీపురం మన్యం, పాడేరు ఐటీడీఏ లో వెలుగు అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టుగా, కొవ్వాడ ప్రత్యేక తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త తహసీల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తానని తెలియజేశారు.

ఉపాధి అక్రమాలపై విచారణ..అధికారులకు నివేదిస్తాం ఏపీడీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలంలోని సైలాడ గ్రామపం చాయతీ పరిధిలో గత కొన్నేళ్లుగా ఉపాధి పనులలో అక్రమాలు చో టు చేసుకున్నయని, పనులు చేయకుండానే మస్తర్లు వేసి పని చేసే వారి శ్రమను దోపిడీ చేస్తు న్నారని ఆ గ్రామస్తులు జిల్లా కలె క్టర్కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు డ్వామా పిడి విచారణ అధికారిగా ఏపీ డి లోకేష్‌ను నియమించారు. శుక్ర వారం సైలాడ పంచాయతీ పరి ధిలో గ్రామ సభ నిర్వహించి వేతన దారుల నుంచి రాతపూర్వకంగా వివరాలు సేకరించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పొగిరి సతీష్ కుమార్ వాళ్లకు పాల్పడి పనిచేసే వారి శ్రమ దోపిడీకి కార కులయ్యారని ఫిర్యాదు చేయడం తో విచారణ మొదలుపెట్టారు. ఈ విచారణలో హైదరాబాద్ విజయ వాడ విశాఖపట్నంలో ఉన్న వారి పేర్లను చెరువు పనులలో మస్టర్లు వేసి ప్రభుత్వ ధనాన్ని దుర్విని యోగం చేశారని, అంతేకాకుండా పనులు చేసిన వారి శ్రమకు తగిన కూలి గిట్టుబాటు కావడంలేదు అని వారు వాపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించి న మొత్తములో సగం వచ్చేదని వారు విచారణ సభ్యులకు వివ రించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు సంబంధిత పేర్లు వివ రాలు విచారణ అధికారి ఏపిడి, ఏపిఎం, టిఏ, గ్రామ సచివాలయ కార్యదర్శిల విచారణలో వెల్లడించారు. అదే సమయంలో పనుల కు హాజరైన కొంతమంది వేతన దారులు అధికారులు వెల్లడించిన పేర్లు వారు ఏ ఒక్క రోజు కూడా చెరువు పనులకు రాలేదని స్పష్టం చేశారు. పొగిరి నర్సింగరావు, అంబల్ల వెంకట నారాయణ, పోగిరి లక్ష్మణరావు, పొన్నాడ అప్పల సూరి, గొంటి రమేష్, రుంకాన రామారావు, సూర్యనారాయణ, కంటు మజ్జ కూర్మారావు, సాకేటి రాజు తదితరులు ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ పై ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. ఈ విషయమై విచా రణ అధికారి ఏపీడి లోకేష్ ను వివరణ కోరగా ఫిర్యాదులో ఉన్న అంశాలను సంబంధిత వేతన దారులను ప్రశ్నించా మని సమయంలో ఫిర్యాదు దారులు ఫీల్డ్ అసిస్టెంట్ సమక్షంలోనే వారు చెప్పేవన్నీ వ్రాతపూర్వకంగా తీసుకున్నామని సమగ్ర దర్యాప్తును ఉన్నతాధికారులకు నివేదిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఎస్.లక్ష్మీనరసమ్మ, సర్పంచ్ సైలడ దాస్ నాయుడు, కార్యదర్శి వెంకట రాంబాబు, వీఆర్వో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం!

ఎస్సీ ఆది ఆంధ్రా జిల్లా కన్వీనర్ చలపతిరావు

విశాలాంధ్ర - నరసన్నపేట : ఎస్సీల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతి స్తున్నామని ఎస్సీ ఆది ఆంధ్రా జిల్లా కన్వీనర్, అడ్వకేట్, వై.చలపతిరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల్లో వెనుకబాటు తనాన్ని మెరుగు పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఎస్సీ కులంలో బాగా వెనుకబడిన వారికి ఈ సెక్షన్ల అభ్యున్నతికి తగు చర్యలు చేపట్టి, క్రిమీలేయర్ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. అంతేకాక ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తా!

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలం లోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్క రిస్తానని నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన ఎర్రయ్య అన్నారు. శుక్రవారం పట్ట ణంలో మత్స్యకారుల సంఘ భవనంలో నూతన కార్యవర్గ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శిగా, సురేష్, కోశాధికారిగా, కృష్ణారావు ఎన్నికైనారు. ఎన్నికైన సభ్యులకు టిడిపి నాయకులు, వారణాశి వెంకటరావు, రమేష్ తదితరులు పూలమాలతో అధ్యక్షుడు, ఎర్రయ్యకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

విశాఖపట్నం వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న సంతోష్

విశాలాంధ్ర - నందిగాం : మండలం మాదిగాపురం పంచాయతీ కి చెందినటు వంటి రోణంకి చామంతి ఆరోగ్యం బాగోలేక వైజాగ్లో చికిత్స పొందు తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది అక్కడికి వెళ్లి పెన్షన్ అందజేయడంతో పింఛన్ దారుల ముఖంలో ఆనందం వెలకట్టలేనిది అని తెలియజేశారు.

మురిసిన మువ్వన్నెల పతాకం

జిల్లాకే తలమానికం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనం

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మువ్వన్నెల పతాక రెపరెపలతో సిక్కోలు గడ్డ మురిసిపోయింది... గాంధీ మందిరం బృందంతో పాటు ఇండియన్ ఆర్మీ కాలింగ్ ప్రతినిధి బృందం శ్రీకాకుళం నగరంలో అంబేద్కర్ అడిటోరియం నుంచి శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిరం స్వతంత్ర సమరయోధుల స్మృతి వనం వరకు జాతీయ పతాకాన్ని భుజాలపై మోసుకొని తీసుకువెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరి మనసు జాతీయభావం, దేశభక్తితో నిండి పోయింది. అనంతరం గాంధీ మందిరంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలతో మువెన్నెల పతాకం మెరిసి మురిసిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులు గోండు శంకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, శాసన సభ్యులు గొండు శంకర్ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ మందిరం, స్వతంత్ర సమరయోధుల స్మృతివనంలో అడుగు పెట్టగానే మనసు భావోద్వేగానికి గురవుతోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గాంధీ మందిరం, ఇంతమంది స్వతంత్ర సమరయోధులు విగ్రహాలు, జాతీయ జెండా ఏర్పాటు ఒకే చోట ఉండడంతో ఈ ప్రదేశం ఓ చారిత్రాత్మక ఘట్టాన్ని రూపుదిద్దుకుంటుంది అన్నారు. ప్రతి ఒక్కరి మదిలో శాశ్వతంగా నిలిచిపోయేలా గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనం నిర్మాణాన్ని అభినందించారు. స్వతంత్ర సమరయోధుల ఆశయాలను, దేశభక్తిని భావితరాలకు తెలియజేయడంలో గాంధీమందిర కమిటీ సభ్యులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ భారతీయ జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమంలో, ర్యాలీలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే తరాలవారికి ఇది ఒక స్ఫూర్తి అన్నారు. విద్యార్థులు, ప్రజలు స్మృతివనాన్ని సందర్శించి త్యాగధనుల స్ఫూర్తిని అందిపుచ్చుకునేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహణకు సహకరిస్తామన్నారు. దేశానికి రెండు కళ్లుగా నిలుస్తున్న సైనికుడు, రైతుల ప్రతిరూపంతో కూడిన అరుదైన విగ్రహాన్ని తనవంతుగా స్ఫూర్తివనంలో ప్రతిష్టిస్తామని ఎమ్మెల్యే శంకర్ చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుండి త్రివిధ దళాల్లో దేశరక్షణ కోసం ఉండడం చాలా గర్వపడాల్సిన విషయం అన్నారు. ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టడానికి దాతలు, ఎన్జీఓలు ముందుకు వచ్చి శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అనంతరం పింగళి వెంకయ్య విగ్రహ దాత గుత్తు సరస్వతి కుటుంబంతో పాటు జాతీయ జెండాను మోసిన ఇండియన్ ఆర్మీ కాలింగ్ ప్రతినిధి శ్రీకాంతు మేమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. గాంధీ మందిర కమిటీ బృందం కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్లకు మెమెంటో ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.ప్రసాద్ రావు, జామి భీమశంకర్, నటుకుల మోహన్, కొంక్యాన వేణుగోపాల్, బాడాన దేవభూషణరావు, నూక సన్యాసిరావు, పొన్నాడ రవికుమార్, కొంక్యాన మురళీధర్, మహిబుల్లా ఖాన్, నక్క శంకరరావు, ఎంవిఎన్ భట్లు, పందిరి అప్పారావు, గుత్తు చిన్నారావు, గుత్తు రవి, శాస్త్రి, నిక్కు అప్పన్న, పైడి హరనాథరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాలమాన్ సింగ్, సీఐ ఉమామహేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణ రావు, టెక్కం రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కీలకం ఇంటర్మీడియట్ : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : విద్యార్థులు భవి ష్యత్తులో ఉన్నత చదువులు చదవాలన్న, ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న, తన దశ దిశ మార్చేందుకు ఇంటర్మీడియటే కీలకమని, ఆ దిశగా విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆమె పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించు కుని ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, డొక్కరి శంకర్, జోగ మల్లేష్, టిడిపి మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్, కొరికాన శంకరరావు, టంకాల రవి శంకర్ గుప్తా కళాశాల ప్రిన్సిపాల్ కె నరసింహమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైశ్యులను సత్యసాయి సేవకులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : జిల్లాలోని కళింగ వైశ్యులకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవకులుగా తీర్చి దిద్దాలని నరసన్నపేట సత్యసాయి సంఘాల కో-ఆర్డినేటర్, పూణ్ణ నారాయణ మూర్తి కోరారు. శుక్రవారం మారుతీనగర్-1వ వీధిలో వున్న శ్రీ సత్య సాయి మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య అధ్యక్షులు, బోయిన గోవిందరాజులు సంద ర్శించారు. ఈ సందర్భంగా సత్యసాయి సంఘాల కో-ఆర్డినేటర్, నారాయణమూర్తి మర్యాదపూర్వకంగా గోవింద రాజులను కలిసి, శాలువతో సన్మానం చేసి, అభినందించారు. అనంతరం గోవిందరాజులు వైశ్యుల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు, సదాశివుని కృష్ణ, జామి వెంకటరావు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మొక్కలు నాటే పనులు ప్రారంభం

విశాలాంధ్ర - టెక్కలి : జిల్లా ఆస్పత్రి ఆవర ణంలో మొక్కలు నాటే పనులు శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు బగాది శేషగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం జరిగిన సమావేశంలో మంత్ర కింజరాపు అచ్చెన్నాయుడు ఆసుపత్రి ఆవరణంలో పచ్చదనాన్ని పెంపొందిం చేందుకు మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. అందులో భాగంగా మంత్రి చెప్పిన మాటను శిరసావహిస్తూ జెసిబితో పనులు చేయిస్తున్నామని అన్నారు. ఆసుపత్రిలో మొక్కలు నాటి రోగులకి పచ్చని వాతావరణంలో ఆహ్లాదకరంగా, ప్రశాంతగా ఉండేలా చూస్తామని అన్నారు. టెక్కలి జిల్లా ఆస్పత్రిని త్వరలో అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20 ఏళ్లుగా రక్తదానం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి

విశాలాంధ్ర - నందిగాం : రక్తదానం చేయండి మరొక ప్రాణాన్ని కాపాడండి అంటూ సచివాలయ ఉద్యోగి కోరాడ రమణబాబు పేర్కొన్నారు. సరైన సమయంలో రక్తం అందక అనేకమంది మృత్యువాత పడుతున్నారని, దానిని నివారించేందుకు అనేకమంది రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఆ కోవకు చెందినవారు సచివాలయం ఉద్యోగి రమణబాబు. ఈయన గత 20 సంవత్సరాలుగా నిరాటంకంగా రక్తదానం చేస్తున్నారు. ఆపద సమయంలో రక్తం కావాలని ఎవరైనా సమాచారం ఇచ్చిన వెంటనే అక్కడికి చేరుకొని తన రక్తాన్ని దానం చేస్తున్నారు. ఇప్పటికి ఆయన అనేక ప్రాణాలు కాపాడారు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు యువకులు ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నారు.

బినామీ ఉద్యోగి నిర్వాకంపై విద్యాశాఖాధికారుల విచారణ

విశాలాంధ్ర - పొందూరు : మండలకేంద్రంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో బినామీ ఉద్యోగి నిర్వాకంపై శుక్రవారం జిల్లా ఉపవిద్యాశాఖాధికారి విజయ లక్ష్మి విచారణ చేపట్టారు. పాఠ శాలలో విద్యార్థినిలకు బినామీ ఉద్యోగి అసభ్య వాట్సాప్ మెసేజ్లు పెట్టడంపై జిల్లా" ఎస్పీకి వెళ్ళిన పిర్యాదుమేరకు ఇటీవల పోలీసులు విచారణ చేపట్టారు. దీనిపై వచ్చిన కథనాలపై ఆర్ జేడీ జిల్లా విద్యాశాఖాదికారికి విచారణ జరపాలని ఆదేశించారు. దీనిపై డీఈవో ఆదేశాలమేరకు ఉప విద్యాశాఖాధికారి విజయలక్ష్మి మహిళా ఉపాద్యాయులతో ప్రత్యేక విచారణ చేపట్టి విషయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఒక ఉపాద్యాయుడు విద్యార్థినులపట్ల అసభ్యప్రవర్తనపైనా విచారణ జరిపారు. పాఠశాలలో జరుగుతున్న సం ఘటనలపై హెచ్ఎం పి. వెంకటరావు నిర్లక్ష్యంపై ఉపవిద్యాశాఖాధికారిణి ఆగ్రహం వ్యక్తం చేసారు. పాఠశాలలో ఏవిషయం పైనా జిల్లా కార్యాలయానికి, అధికారులు సమాచారం ఉండదని తెలిపారు. విచారణ నివేదికను రాష్ట్ర జిల్లా విద్యాశాఖాధికారులకు అందజేయ డం జరుగుతుందని ఉప్యాటీ డీఈవో విజయలక్ష్మి తెలిపారు.

కనిమెట్ట బ్రాంచ్ పోస్టాఫీసులో ఆర్థిక అవకతవకలపై విచారణ

విశాలాంధ్ర - పొందూరు : మండలం కనిమెట్ట బ్రాంచ్ పోస్టాఫీసులో బీపీఎం ఆర్థిక అవకతవకల పై శుక్రవారం పోస్టల్ జిల్లా అధికారులు విచారణ జరిపారు. బ్లీఎం లోకేష్ రెండు రోజులుగా కార్యాల యానికి రాక పోవడం, తమ ఖాతాల నిర్వహణపై అనుమానంతో గ్రామానికి చెందిన ఖాతాదారులు జిల్లా పోస్టల్ అధికారులకు పిర్యాదు చేసారు. దీనిపై జిల్లా అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్ గౌరాశంకర్ రెండు రోజులుగా విచారణ జరుపుతున్నారు. రెండునెలలుగా ఖాతాదారులు కడుతున్న ఎస్బీ, ఆర్డీ అకౌంట్లకు చెం దిన నగదు వారి ఖాతాలో జమచేయకుండా తన సొంత అవసరాలకు వినియోగించుకుని ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు ఏఎస్పీ గుర్తించారు. రెండురోజులుగా జరిపిన విచారణల్లో సుమారు రూ. 50 వేలు పైగా ఆర్థికలావాదేవీలలో అవకతవకలను గుర్తించా మని పూర్తిస్థాయిలో ఖాతాదారులను విచారణ జరపాల్సి ఉందని ఏఎస్పీ గౌరీశంకర్ తెలి పారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

విశాలాంధ్ర - పలాస : వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని పలాస వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు ఎల్ వి మధు అన్నారు. శుక్రవారం పలాస మండలం పూర్ణభద్ర గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రైతులతో సమావేశం నిర్వహించి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో నాలుగు మండలాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పలాస మండలంలో పూర్ణభద్ర గ్రామంలో పొలంబడి కార్యక్రమానికి ఎంపిక చేసామన్నారు. 14 వారాల పాటు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. ప్రతి గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటిపై రైతులు పూర్తి అవగాహన చేసుకోవడం ద్వారా వరిసాగు చేసే సమయంలో మెలుకువలు తెలుసుకోవచ్చు అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు చేసిన పంటలను గుర్తించి అధిక ధరలకు అమ్మకాలు చేపట్టేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పలాస వ్యవసాయ శాఖ ఎఓ పోలారావు, ఎఈఓ సిహెచ్ శారద, సత్యవతి, స్వాతి, శ్రీనివాస్, రైతులు వరిశ తారకేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల మధ్య కొట్లాట

విశాలాంధ్ర- పొందూరు : మండలకేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడురోజుల క్రితం విద్యార్థులు పమ్మిన ధనుంజయ, వి.వెంకటరమణల మధ్య కొట్లాట చోటుచేసుకుంది. ఈ కోట్లాటలో విద్యార్థి ధనుంజయ తీవ్రంగా గాయపడిచేయి విరగడంతో ఆస్పత్రి పాలయ్యా డు. వివరాలలోకి వెళితే మూడురోజులక్రితం మంగళవారం తరగతిగదిలో పుస్తకాల విషయంలో తరగతి గదిలో వివాదం చోటుచేసుకుంది. విశ్రాంతిసమయంలో మూత్ర విసర్జనకు బయటకు వెళ్ళిన విద్యార్థులమధ్య మరళ వివాదం చోటుచేసుకుంది. ధనంజ యపై వెంకటరమణ విచక్షణా రహితంగా చేయిపై తీవ్రంగా కొట్టడంతో చేయి విరిగింది. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు ధనుంజయను ఆసుపత్రిలో చేర్పించారు. పాఠశాలల్లో ఇంత పెద్ద సంఘటన జరిగినప్పటికీ హెచ్ఎం పట్టించుకోలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. నాడు-నేడు పనులలో బాత్రూంలకు లక్షలాది రూపాయలు ఇప్ప చేసినప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థులు మూత్ర విసర్జనకు బయటకు వెళ్లిపోవలసి వస్తుందని అందుకే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తల్లిదండ్రులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణ మూర్తి

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎస్వి రమణమూర్తి కోరారు.ఆమ దాలవలస విద్యాశాఖ కార్యాల యావరణలో శుక్రవారం సాయం త్రం జరిగిన సమావేశంలో మాట్లా డారు. గత ప్రభుత్వం లో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు జరిగిన నష్టాన్ని ఖండిస్తూ అధికారంలో వచ్చిన వెంటనే ఉద్యోగుల సమ స్యలన్నింటినీ పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ నిచ్చి అధికారం లోకి వచ్చారన్నారు. ప్రభుత్వం తాత్సారం లేకుండా ఇచ్చిన హా మీలు నిలబెట్టుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి ఆర్థిక శ్వేత పత్రంలో 21,980 కోట్లు పెండింగ్ బకాయిలు ఉద్యో గులకు రావాలని ప్రకటించారని కానీ వాటి విడుదలపై ఏలాంటి ప్రకటన చేయలేదన్నారు. ప్రభు త్వవిద్యా వ్యవస్థనే కబలిస్తున్న 117 ఉత్తర్వు రద్దు, సీపీయస్ రద్దు హామీలను నిల బెట్టు కోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యాశాఖాధికారులు ప్రాథమిక తరగతులు విలీనం, తెలుగుమీడియం రద్దు కారణం గా మిగిలిన పోస్టులనె మిగులు పోస్టులుగా చూపుతున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తమ్మి నాయుడు అన్నారు.వెంటనే షెడ్యూల్ విడుదల చేసి పదోన్న తులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చే స్తామంటూనే తల్లికి వందనం పథకం ప్రైవేటు పాఠశాలలకు వర్తింపుజేయడంలో వారి చిత్తశుద్ధి తేటతెల్లం అవుతుందని వాఖ్యానించారు. సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగింపు, యాప్ల రద్దు, హెల్త్ కార్డు సమస్య ల పరిష్కారం, కేజీబీవీ ఉద్యోగు లకు టైంస్కేల్ వర్తింపు, సమగ్రశిక్ష ఉద్యోగులకు నెలవారీ జీతాలు చెల్లింపు,అంబేద్కర్ గురుకుల ఉద్యోగులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరా రు. సమావేశం లో జిల్లా ఆర్థిక కార్యదర్శి పి. రామకృష్ణ,జిల్లా అసోషియేట్ అధ్యక్షులు జి.ర మణ, అన్నజీ బాబు రామచంద్ర, రమేష్, రామారావు వివిధ మం డలాల బాధ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం : ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలం అఖింఖాన్పేట గ్రామంలో రూ.50.8 లక్షలతో నిర్మించనున్న రక్షిత మంచినీటి పథకానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీకాకుళం కార్పోరేషన్లో గతంలో విలీనమైన తోటపాలెం, కుశాలపురం గ్రామ పంచాయతీలను తిరిగి ఎచ్చెర్ల మండలంలో కొనసాగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాగునీరు, సాగునీరుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్య రంగాల్లో నియోజకవర్గాన్ని ముందంజలో ఉండేలా తన శక్తివంచనలేకుండా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్ష డు చౌదరి నారాయణమూర్తి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గూరు జగపతిబాబు, కూటమి నేతలు సంపతిరావు నాగేశ్వరరావు, విశ్వక్సేన్. పైడి ముఖలింగం, కొత్తకోట అమ్మినాయుడు, బచ్చు కోటిరెడ్డి, గాడు రామారావు. బల్లాడ అరుణ, డీఈఈ సూర్య నారాయణ, జేఈ హేమలత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల హెచ్ఎంకు షోకాజునోటీసు

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి. వెంకటరావు కు జిల్లా విద్యాశాఖాధికారులు శుక్రవారం షోకాజు నోటీసు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8న ఎంఎస్సీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమయంలో అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సెలవు పెట్టడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనిపై అధికారులు హెచ్ఎం షోకాజునోటీసు జారీ చేసినట్లు ఎంఈవో -1 రామరాజు తెలిపారు.

ధ్రువపత్రాలు జారీలో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కవిటి : లబ్దిదారులకు కుల,ఆదాయ, భూమికి సంబంధించిన ధ్రువ పత్రాలు జారీలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మురళీ మోహన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్రువపత్రాలతో పాటు రైతులకు పాసుపుస్తకాలు జారీలో అప్రమత్తంగా ఎటువంటి పొర పాట్లకు తావులేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పి రామచంద్రరావు, సీనియర్ సహాయకులు రమణమూర్తి, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అమ్మపాలు అమృత తుల్యం

విశాలాంధ్ర - కవిటి : అమ్మపాలు అమృత తుల్య మని సూపర్వైజర్లు క్రిష్ణవేణి, లక్ష్మీలు అన్నారు.ఈ మేరకు శుక్రవారం రాజపురం, భైరిపురం, వరక అంగ న్వాడీ కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపోహాలు వీడి బాలిం తలు పిల్లలకు పాలు పెట్టాలని అన్నారు. తల్లిపాలు ద్వారానే శిశువు త్వరగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

పింగళికి ఘన నివాళి

విశాలాంధ్ర - కవిటి : జాతీయ జెండా సృష్టికర్త పింగలి వెంకయ్య 148వ జయంతి వేడుకలను పెద్ద యర్రగోవిండపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం దేవదాస్ మాట్లా డుతూ మహాత్మ గాంధీ ప్రతిపాదనతో వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

జెబిటి ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - జలుమూరు : భారత దేశానికి అపూర్వమైన జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య 148వ జయంతి సారవకోట మండలం అవలింగి జెపిటి పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు జాతీయ పతాకంలో ఉన్న మూడు వర్ణాలు రంగులు గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ పూరించారు ప్రతి ఒక్కరి చేతిలో జాతీయ పతాకాన్ని పట్టి వెంకయ్యకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ పై శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె వి మహేశ్వర రెడ్డిలతో కలసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ముఖ్య అతిథి హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, అనంతరం వారి ప్రసంగం, స్వాతంత్ర్య సమర యోధులతో పరిచయ కార్యక్రమం, మాక్ డ్రిల్, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రశంసా పత్రాల పంపిణీ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రతిష్టాత్మక పరేడ్ కార్యక్రమాన్ని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిర్వహించాలని, వేదిక ఏర్పాట్లను ఇంజనీరింగ్ శాఖ, రెవిన్యూ డివిజనల్ అధికారి, స్థానిక తహశీల్దార్ పర్యవేక్షిస్తారని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ, జిల్లా పౌర సరఫరాల అధికారి, గిరిజన సంక్షేమం, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, వెలుగు, అటవీ శాఖ, కుటుంబ సంక్షేమం, డా.వై.యస్.ఆర్.ఆరోగ్యశ్రీ, గ్రామీణ నీటిసరఫరా విభాగం, రహదారుల భద్రత, అగ్నిమాపక శాఖ, డ్వామా తదితర శాఖలు తమ కేంద్ర కార్యాలయాలను సంప్రదించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇనుమడింపజేసేలా శకటాలతో ప్రదర్శించాలని, ఆకర్షణీయంగా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవార్డుల కోసం ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల వివరాలు అందజేయాలన్నారు. ప్రతీ శాఖ నుండి ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులకు మాత్రమే అవకాశం కల్పించాలని సూచించారు. అలాగే పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్ పర్యవేక్షక ఇంజినీరును ఆదేశించారు. అధికారులందరూ వారికి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, రెవిన్యూ డివిజనల్ అధికారులు సి.హెచ్ రంగయ్య, భరత్ నాయక్, సుదర్శన దొర, నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు, డిఎస్ఓ శాంతిశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి. మీనాక్షి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వర రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశ్వరావు, డీపీఓ వెంకటేశ్వరరావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జలుమూరులో పింగళి వెంకయ్య 148వ జయంతి

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మన జాతీయ పతాక రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య 148 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు నేటి విద్యార్థులకు జాతీయ పతాకంపై మన దేశ అభివృద్ధిపై తెలుసుకోవలసిన బాధ్యత యువతరంపై ఉందని నర్సన్నపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మంత్రి నరసింహమూర్తి అన్నారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే స్వతంత్రం సిద్ధించిందని మన దేశ చరిత్రను జాతీయ జెండాను రాసి ప్రపంచ దేశాల్లో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించిన మహోన్నతమైన వ్యక్తి పింగళి వెంకయ్యని కొనియాడారు ఆయనతోపాటు ప్రిన్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

జ్వరాల సీజన్...సర్కారు ఆసుపత్రిలో నిర్లక్ష్యం

విశాలాంధ్ర - సోంపేట : పల్లెల నుంచి పట్టణాల వరకు ప్రస్తుతం జ్వరాలు విజృంభిస్తున్నాయని ఈ పరిస్థితుల్లో సోంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఉన్నా రోగులు అవసరమైన పరీక్షలు చేసే సదుపాయాలు లేక పేద ప్రజలు జ్వరాల కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్లను ఆశ్రయించాల్సి వస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఢిల్లీరావు శుక్రవారం సోంపేటలో విలేకర్లతో మాట్లాడారు. పలాసపురం, రామయ్యపట్నం తదితర గ్రామాల్లో జ్వరాల బారిన పడి మహిళలు చనిపోవడం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా ఆందోళనకరంగా ఉందని అన్నారు. జ్వరాలను నియంత్రించే ప్రభుత్వ వ్యవస్థ పటిష్టం లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని విమర్శించారు. సోంపేట పట్టణంలో కోట్ల రూపాయల వ్యయంతో నూతన ఆసుపత్రుల భవనాలు నిర్మించి అవసరమైన వైద్యులను సిబ్బందిని ప్రభుత్వం నియమించినప్పటికి అత్యవసరమైన సీబీసీ మిషన్ లేకపోవడం వైద్యపరీక్షలకు ప్రైవేట్ ల్యాబ్లను ఆశ్రయించాల్సి వస్తోందని అన్నారు. ప్రస్తుతం సాధారణ జ్వరాలతో పాటు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలతో ప్రజలు తల్లడిల్లుతూ జ్వరాల బాగు కోసం వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రం వరకు వెళ్లాల్సి రావడం దురదృష్టకరమని అన్నారు. ఈ పరిస్థితుల్లో పేద ప్రజల ఆర్థిక పరిస్థితులు అనుకూలించక దీనావస్థలో సదుపాయాలు లేని సర్కార్ ఆసుపత్రి పైనే ఆధారపడాల్సి రావడం పేదల దౌర్భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ట హేమారావు, తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : సాయుధ పోలీసు సిబ్బంది విధులను అంకిత భావంతో నిర్వర్తించాలని అడిషనల్ ఎస్పీ జి.ప్రేమ్‌కాజల్ అన్నారు. ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు మైదానంలో సిబ్బంది నుంచి ఆమె శుక్రవారం గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సిబ్బందికి క్రమశిక్షణ చాలా ముఖ్యమన్నారు. శారీరక, మానసిక ధృఢత్వంతోనే చురుకుగా ప్రజలకు సేవలందించవచ్చన్నారు. పోలీసు పెరేడ్ను పరిశీలించి ఆమె పలు సూచనలు చేశారు.

సానుకూల దృక్పథంతోనే సత్ఫలితాలు

విశాలాంధ - ఎచ్చెర్ల : సానుకూల దృక్పథంతోనే సత్ఫలితాలు సాధించే వీలుందని మోటివేటర్ పిరియా జాగృతి అన్నారు. శ్రీ శివానీ ఇంజ నీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో శుక్రవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అనే అంశంపై ఆమె మాట్లాడారు. నైపుణ్యాలు పెంపొందించు కోవడంతోనే అద్భుతాలు సాధించగలరన్నారు. ఇంజనీరింగ్ విద్యకు మంచి అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకొనేలా ముందుకుసాగాలన్నారు. ప్రయోగాత్మకంగా చదవడంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో యాజమాన్య ప్రతినిధులు పి.దుర్గాప్రసాద్ రాజు, డి.వెంకటరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల్లో ఆధిపత్యానికి సిద్ధమవుతున్న టీడీపీ

విశాలాంధ్ర - కొత్తూరు : స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికల్లో ఆధిపత్యానికి అధికార తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతుంది ఈ నెల 8 తేదిన జరగనున్న ఎన్నికలకు 2009 విద్యాహక్కు చట్టం ప్రాప్తికి రెండురోజుల క్రితం విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది ఇవి రాజకీయాలు అతీతమైన ఎన్నికలు. అయినప్పటికి తమ వారికే స్కూల్ కమిటీల్లో అధికారం కావాలన్న కాంక్ష స్థానిక టీడీపీ నాయకుల్లో ఉంది ఆ దిశగా వారు సిద్ధమవుతున్నారు ఇప్పటికే ఉన్నత ప్రజా ప్రతి నిధుల నుండి స్థానిక టీడీపీ శ్రేణులకు ఈ ఎన్నికలు పై తగు సూచనలు వచ్చాయి ఇక వైసిపి పార్టీ నాయకులు ఇటీవల సాధారణ ఎన్నికల ఓటమీ నైరాశ్యం నుండి ఇంకా తేరుకోలేదు కాగా ప్రాథమిక పాఠశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో ప్రతీ తరగతి లో విద్యార్థుల తల్లి తండ్రులు ముగ్గురు సభ్యులను ఎన్ను కుంటూరు. అలా ఎన్నికైన. సభ్యులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మెన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారు. కొత్తూరు మండలంలో 68 ప్రాథమిక పాఠశాలల కమిటీలు 8 యూపి స్కూల్స్ 7 హైస్కూల్స్ కమిటీలు కు స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.

నారాయణపురంకాలువకు విడిచిపెట్టని సాగునీరు

రైతులకు ఇక్కట్లు

విశాలాంధ్ర - పొందూరు : మండలంలో నారాయణపురం కాలువపరిధిలో వ్యవసాయపనులు ప్రారంభించి నెలరోజులు గడుస్తున్నా నారాయణపురం కాలువకు అధికారులు సాగునీరు విడిచిపెట్టకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని గోరింట సాగునీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షులు పొన్నాడ రామారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణపురం ఎడమకాలువ కాలువ పరిధిలో సంతకవిటి, పొందూరు, ఎచ్చర్ల మండలాలకు చెందిన వేలాది ఎకరాలు ఆయకట్టుగా ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సాగునీరులేక వేలాది ఎకరాలు వరిపంట ఎండిపోతుందని ఇలాగే కొనసాగితే పంటలు వరినారు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. నారాయణపురం ప్రొజెక్ట్ అధికారుల తీరుపై మండలరైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉంది. అధికారుల నిర్లక్ష్యం పై ఎంఎల్ఏ రవికుమార్ దృష్టికి తీసుకువెళతామని రామారావు తెలిపారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం రాజపురం-2 సచివాలయం పరిధిలోని తెలుకుల.తేజామణి అను వృద్ధురాలు విశాఖలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.ఆమెకు శుక్రవారం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ బత్తుల.హేమంత్ ఆసుపత్రికి వెళ్లి పింఛను అందించడం జరిగింది.ఆ మేరకు ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటలు పోటీలు

విశాలాంధ్ర - జలుమూరు : స్వాతంత్ర దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు పలు క్రీడా పోటీలను జలుమూరు మండలం చల్లవానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖలింగం ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడలని నిర్వహించారు దగ్గరుండి పలు క్రీడలు నిర్వహించారు బాల బాలికలు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని పోటాపోటీగా విజయం సాధించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

అక్రమంగా ఇసుక దోపిడీ

- చంద్రబాబు అనుచరుల మంటూ హల్చల్
- అర్ధరాత్రి కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వైసిపి నాయకులు చింతాడ రవికుమార్
- కలెక్టర్ ఆదేశాలతో అధికారులు చేరుకొని నిలుపుదల

విశాలాంధ్ర - ఆమదాలవలస : వందల సంఖ్యలో లారీలు గురు వారం రాత్రి బూర్జ మండలంనారా యణపురం గ్రామం వద్ద నాగావ ళి నదిలో ఇసుక దోపిడీకి పాల్పడిన తెదేపా నాయకులు బయట కు వచ్చి గురివింద కథలు చెబు తున్నారని, ఈ దోపిడీ అంతా చంద్రబాబు కనుసన్నల్లోనే జరు గుతుందని వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదా లవలస లో గల జగనన్న ప్రజా సేవాకార్యాలయం లో విలేకర్ల తో రవికుమార్ మాట్లాడుతూ టిడిపి నాయకులు వారి అసలు రంగు బయట పెడుతున్నారని, వారి ధన దాహం ఖనిజ సంపదను హరించి వేస్తుంద న్నారు, గురు వారం రాత్రి నారాయణపురం గ్రామానికి వందల సంఖ్యలో లారీ లు చేరుకొని, నదిలో 5 మెషీన్లు దించి అక్రమంగా ఇసుకను తర లిస్తున్నారని, ఈ విషయం తెలు సుకున్న బూర్జ మండల వైసిపి కార్యకర్తలు ఫోటోలు, వీడియోలు తీసి తనకు పంపించారని, వాటి ని వెంటనే కలెక్టర్‌కి పంపించి ఫో న్లో మాట్లాడానని, తరువాత కలెక్టరు ఆదేశాలతో అధికారులు అక్కడకు చేరుకొని పరిశీలించి ఇసుక అక్రమ తవ్వకాల్ని నిలుపు దల చేశారని రవి కుమార్ తెలి పారు. కాని అక్రమ త్రవ్వకాలు జరుపుతున్న మెసీన్లు, లారీలు సీజ్ చేసి కేసులు ఎందుకు నమో దు చేయలేదో దీని వెనుకన ఉన్న టిడిపి పెద్దల వ్యవహారం బయ టకు తెలియాల్సి ఉందని రవి కుమార్ అన్నారు. నారాయణ పురం ఆనకట్ట ఎగువన గల పేరుకు పోయిన మట్టి, బురద, ఇసుకను తొల దించడానికి ఇరిగేషన్ అధికారులు అనుమతి కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు ధరఖాస్తు చేసియున్నారని, ఇంకా అనుమతులు రాలేదని, అపేరు చెప్పి టిడిపి పెద్దలు అక్ర మ ఇసుక దోపిడీలు కి పాల్పడు తున్నారని, అలాగే వర్షాకాలంలో మట్టి, బురద తొలగింపునకు ఎలా ధరఖాస్తు చేస్తారని, దీనిపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేస్తామని రవికుమర్ అన్నారు.ఈ సమావేశంలో వైయ స్సార్సీపి జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షులు కొప్పల ఈశ్వర రావు, వైసిపి నాయకులు అన్నెపు క్రిష్ణ, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అమృత తుల్యం తల్లిపాలు

తల్లిపాల అవగాహన వారోత్సవం

విశాలాంధ్ర - ఆమదాలవలస : తల్లిపాలు బిడ్డకు అమృత తుల్య మైన వని సిడి పిఓ అనురాధ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారో త్సవాల్లో భాగంగా పట్టణంలోని 12, 13 వార్డుల అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలపై అవగాహన కల్పించారు. సెక్టార్ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భి ణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గూర్చి వివరించారు. తల్లి పాల ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించా రు. బాలింతల నుండి ఆరు మా సాల వరకు విధిగా తల్లిపాలనే అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అంది స్తున్న పౌష్టికాహారాన్ని తల్లి తీసు కోవడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లతో పాటు సెక్టర్ అధికారి లేలా రని స్థానిక తెలుగుదేశం నాయ కులు ఉన్నారు.

పచ్చదనంతో పర్యావరణానికి మేలు

ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : పచ్చదనంతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పలాస ఎమ్మెల్యే శిరీష అన్నారు. శుక్రవారం పలాసలోని కిడ్నీ ఆస్పత్రి ప్రాంగణంలో ఆ నలుగురు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో అడవుల విస్తీర్ణం తగ్గిపోతోందని, రుతు పవనాల రాక ఆలస్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న అనర్థాలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.